మహిళలకు ఆపన్న హస్తం వన్‌స్టాప్ సెంటర్ : జడ్జి

ప్రజాశక్తి - కడప : ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్ స్టాప్ సెంటర్ (సఖి) అని, ఒకే చోట అన్ని సేవలు లభిస్తాయని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. శనివారం కడప నగరం రిమ్స్ ఆవరణంలో ఉన్న వన్ స్టాప్ సెంటర్‌ను జడ్జి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒకే చోట అనేక సేవలున్నాయని చెప్పారు. రిజిస్టర్స్‌ను పరిశీలించారు. వన్ స్టాప్ సెంటర్‌లో అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీస్ సహాయం, మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయి. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చు అని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు.

ఎరుపెక్కిన క(గ)డప

- ఘనంగా సిపిఎం జిల్లా మహాసభ ప్రారంభం
- నగరంలో భారీ ర్యాలీ, బహిరంగసభ
- ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు
- ప్రత్యేక ఆకర్షణగా మహిళల కోలాటం
- చైతన్యం నింపిన నేతల ప్రసంగాలు

కడప నగరం ఎర్రజెండా రెపరెపలతో ఎరుపెక్కింది. ఎక్కడ చూసినా ఎర్రజెండాలు రెపరె పలాడాయి. ఉద్యమ నినా దాలు హోరెత్తాయి. కళాకారులు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డప్పుల వాయిద్యాలు, యువకుల కేరింతలు, మహిళలు కోలాటాలు ఉత్సాహపరిచాయి. వందలాది మంది వాలంటీర్ల కవాతు, సిపిఎం జెండాలను చేత పట్టుకుని మహిళలు ప్రదర్శనగా నడుచుకుంటూ వచ్చిన తీరు అద్యంతం ఆకట్టుకుంది. నేతల ప్రసంగాయి ఉత్తేజపరిచాయి. చైతన్య స్ఫూర్తితో అత్యంత ఉత్సాహ పూరితంగా శనివారం సిపిఎం 12వ మహాసభ ప్రారంభమైంది. శని, ఆదివారాలు రెండ్రోజులపాటు మహా సభ జరగనుంది.
- ప్రజాశక్తి - కడప ప్రతినిధి/కడప అర్బన్/కడప

బహిరంగ సభ వేదికపై అభివాదం తెలుపుతున్న సిపిఎం నాయకులు

మాట్లాడుతున్న ఎం.ఎ.గఫూర్

బహిరంగ సభకు జిల్లా నలుమూల నుంచి హాజరైన నాయకులు, కార్యకర్తలు

ఎరుపెక్కిన కడప గడప

సిపిఎం 12 వ మహాసభ సందర్భంగా శని వారం నగరం లో భారీ ప్రదర్శన జరిగింది. జిల్లా సిపిఎం శ్రేణులు నగరం లోని జియోన్ వ్యాయామ కళాశాల నుంచి 12 ఎర్రజెం డాలు, 12 భారీ బ్యానర్ల తో కూడిన ఆకట్టుకునే నినా దాలతో కూడిన భారీర్యాలీ నిర్వహించారు. రెడ్‌షర్ట్ కామ్రేడ్ల కవాతు, డప్పువాయిద్యాలు, మహిళా కోలాట నృత్య ప్రదర్శ నలు, ఆటో ర్యాలీతో రహదారి పొడువునా వినూత్న ప్రదర్శ నలతో ఆకట్టుకునే రీతిలో కోళా హలంగా ఐటిఐ సర్కిల్ బహి రంగసభ వేదిక వద్దకు చేరుకున్నాయి. వారి వెనుక సిపిఎం నాయ కులు ప్రద ర్శనగా ముందుకు నడిచారు. ఎంతో క్రమశిక్షణగా సాగిన ప్రదర్శన ఎంత గానో ఆకట్టుకుంది.

మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న జి.చంద్రశేఖర్

మాట్లాడుతున్న ఐ.ఎన్.సుబ్బమ్మ

ఆద్యంతంగా ఆసక్తిగా నేతల ప్రసంగాలు

ర్యాలీ, ప్రదర్శన అనంతరం ఐటిఐ సర్కిల్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన బహిరం గసభ జరిగింది. ఈస భల్లో ముఖ్యఅతిథులుగా హాజరైన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకరన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి సర్కారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధా నాలను కేంద్ర కమిటీసభ్యులు ఎం.ఎ గఫూర్ తీవ్రంగా విమ ర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఎ ఫర్ అమరావతి, పి ఫర్ పోలవరం అంటు న్నారని, దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ పరిస్థితేమిటో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని హెచ్చరించారు. కడప, బద్వేల్, పోరుమామిళ్ల, బి.మఠం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ప్రాంతాల్లో పేదల అనుభవిస్తున్న భూములకు, ఇళ్లు, ఇళ్ల స్థలా లకు పట్టాలు ఇవ్వాలన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుస రిస్తున్న ధోరణిని సునిశితంగా విమర్శించారు. గోదావరి నుంచి బనకచర్ల అనుసంధానం పేరుతో ఆడుతున్న బూటకపు రాజకీయా లను లెక్కలతో సహా విడమరిచి చెప్పారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న కుటు ంబంతో సహ అసువులు బాస్తుంటే కేంద్ర, రాష్ట్రప్రభు త్వాలు ఏమి చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేరళ తరహాలో రైతాంగ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిస్తే రైతులు బలవన్మరణాలకు పాల్ప డబోరని వివరించారు. భూములను కార్పొరేట్ సం స్థలకు కట్టబెట్టేం దుకు ముఖ్యమంత్రి ఉవ్విళ్లూరుతున్నారని విమర్శించారు. విద్యుత్ ఒప్పందాల్లోని అవినీతిని వెలికి తీయడానికి ఇద్దరూ తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, స్కీమ్ వర్కర్లు, కార్మికులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కా రమవుతాయని తెలి పారు. అనంతరం సిపి ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శివకుమార్, మనోహర్, ఐ.ఎన్ సుబ్బమ్మ మాట్లాడుతూ కెసి కెనాల్ స్థిరీకరణ, బ్రహ్మ ంసాగర్ ఉప కాల్వలు పను లు చేపట్టకపోవ డంతో సు మారు 1.20 లక్షల ఎక రాలు నిరు పయోగంగా మారు తోందన్నా రు. అంతకు ముందు జిల్లా కార్యదర్శి జి. చంద్ర శేఖర్ మాట్లా డుతూ గత మూడేళ్లలో చేపట్టిన కార్యక్రమాలను పున: సమీక్షించుకుని, రాబో యే మూడేళ్ల రాబోయే మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యలను గుర్తించి, 12వ మహా సభలో వాటి పరిష్కా రానికి సంబంధించిన ప్రణా ళిక రూపకల్పన చేస్తా మన్నారు. కార్యక్ర మంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామ నూరు శ్రీనివా సులరెడ్డి, దస్తగి రిరెడ్డి, అన్వేష్, నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, సుంకర రవి, వీరణాల శివ నారాయణ, శివకుమార్, రాహుల్, చిన్ని, విజయ్, ఉదయ్, బద్వేల్ శ్రీనివాసులు, బైరవప్రసాద్, సునీల్, గౌసియాబేగం, ముంతాజ్, రాజామణి, తిరుపాల్, ప్రకాష్, నారాయణ, ఐద్వా నాయకులు షంషాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బి.మనోహర్

మాట్లాడుతున్న రామమోహన్

మాట్లాడుతున్న శివకుమార్

ఆకట్టుకున్న మహిళల కోలాటం, విప్లవ గీతాలు ఆలపిస్తున్న ప్రజానాట్య మండలి కళాకారులు

మహాసభ సందర్భంగా నగరంలో ఆటోల ర్యాలీ

శనగ రైతుల్లో ఆందోళన

- రాలిపోతున్న పూత
- నియోజకవర్గ వ్యాప్తంగా 42 వేల ఎకరాల్లో పంట నష్టం
- దిగుబడి పూర్తి స్థాయిలో తగ్గుతోందని రైతుల ఆవేదన

పూత నిలబడని శనగ పంట

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఇటీవల వరుస తుపానులు శనగ రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. వర్షాల కారణంగా రబీలో సాగు చేసిన బుడ్డ శనగ పూత రాలిపోతోంది. దీంతో దిగుబడి పూర్తి స్థాయిలో తగ్గుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గతంలో వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో మొగిలి ఏర్పడి పూత నల్లగా మారింది. తెగుళ్లబారిన పడి కొంతమేర పంట దెబ్బతింది. ప్రస్తుతం తుపాన్ తాకిడికి పూత రాలిపోవడం మరో పెద్ద దెబ్బని చెప్పవచ్చు. నియోజకవర్గంలో దాదాపు 42 వేల ఎకరాల వరకు బుడ్డశనగ సాగు చేశారు. అత్యధికంగా సింహాద్రిపురం మండలంలోని సుమారు 16 వేలు, లింగాలలో 10 వేలు, తొండూరులో 5 వేల ఎకరాలు, పులివెందులలో 2 వేలు, వేముల మండలంలో 4వేల ఎకరాలు, వేంపల్లి మండ లంలో 3 వేలు, చక్రాయపేట మండలంలో 2 వేల ఎకరాల్లో రైతులు బుడ్డశనగ సాగు చేశారు. కోటి ఆశలతో పంటను సాగు చేసిన రైతుల ఆశలు ఆడియాశలయ్యాయి. సాగు చేసిన పంట దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనగ పంటలో పూత, పిందె రెండూ లేక పోవడంతో దిగాలు పడు తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పంట సాగుకు ఖర్చు చేశారు. తీరా పంట చేతికొచ్చే సమయంలో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడటంతో జీర్ణించుకోలేకపోతున్నారు. అప్పులు చేసి పంట సాగు చేస్తే కనీసం పెట్టుబడులైనా వస్తాయా లేదా అనే సందేహంలో ఉన్నారు. నష్టాల బాటలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

ఆరున్నర ఎకరాలు ఎకరాల్లో బుడ్డశనగ సాగుకు రూ.85 వేలు ఖర్చు చేశాను. ప్రస్తుతం 20 శాతం కూడా పంట దిగుబడి వచ్చేటట్లు లేదు. పంటల సాగుకు దిగాలంటేనే భయ మేస్తోంది. ప్రభుత్వమే ఆదుకోవాలి.

- రామాంజనేయరెడ్డి, శనగ రైతు, లింగాల మండలం

వర్షాలతో పూత రాలుతున్నాయి

ఇటీవల కురుస్తున్న తుపాన్, వర్షాలతో పూత రాలుతున్నదని దీనివల్ల పంట దిగుబడి తగ్గే అవకాశం ఉంది. రైతులు నష్టపోయే విష యాన్ని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు తగు న్యాయం జరిగేలా చూడాలి.

- గంగమ్మ, శనగ రైతు, వేముల మండలం

'ఈ డిఇఓ మాకొద్దు'

- ఉపాధ్యాయ సంఘాల నాయకుల ధర్నా

జెసికి వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ప్రజాశక్తి- కడప అర్బన్

ఈ డిఇఒ మీనాక్షి తమకొద్దని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదికలో 27 సంఘాల నాయకులు ముక్తకంఠంతో తెలిపారు. శనివారం డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా లోని ఉపాధ్యాయ సంఘాలన్నీ కేవలం ఒక అధికారి జిల్లాకు వచ్చిన రెండు నెలల్లోనే ఏకమై 'ఈ అధికారి మాకొద్దు' అనే నినాదంతో జెసి అదితిసింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు జిల్లాలోని 6,380 మంది ఉపాధ్యాయులకు వివిధ సమస్యలపై ప్రాతినిథ్యాలు వస్తూ ఉంటారని తెలిపారు. వారి సమస్యల పరిష్కారం కోసం డిఇఒను సంప్రదించాలని చూస్తే అందుబాటులో ఉండరని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత కార్యాలయానికి వస్తారని, పలుమార్లు ఫోన్‌చేసినా రిసీవ్ చేసుకో కపోవడం చేసుకోరని చెప్పారు. ఆమె అందుబాటులో ఉంటే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. డిఇఒ పాఠశాలల పర్యవేక్షణకు వెళ్ళినప్పుడు ఆ పాఠశాల మీద ఎటు వంటి ఫిర్యాదు, ఏ సమస్య లేనప్పటికీ ప్రధానో పాధ్యాయులను, సహ, సహ ఉపాధ్యాయులను దుర్భాషలాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఐక్యవేదిక విన్నపాన్ని మన్నిస్తూ డిఇఒ మీనాక్షిని తప్పించాలని జెసికి విజ్ఞప్తి చేశారు.

'కూటమి'కి ప్రజలే బుద్ధి చెబుతారు : వైసిపి

ప్రజాశక్తి - కడప

ఏడు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు నష్టాలు, కష్టాలు తప్ప మేలు చేసింది ఏమీ లేదని, రాబోయే కాలంలో వారే బుద్ధి చెబుతారని కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. కేవలం పింఛన్లు పెంచడం తప్ప పథకాలు ఏవి ప్రవేశపెట్టలేదన్నారు. శని వారం వైసిపి కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడారు. లక్ష కోట్లు అప్పు చేశారు తప్ప ప్రజలకు మంచి కార్యక్రమం ఒక్కటి చేయలేదని విమర్శించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రయివేట్ పరం చేస్తున్నామని వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు అని తెలిపారు. ఇది ప్రజలతో, ఆరోగ్యంతో చెలగాటం ఆడటమే అన్నారు. తప్పకుండా రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు అని హెచ్చరించారు. ఆరోగ్య శ్రీతోపాటు 108ను కూడా పక్కన పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విలేకరుల సమా వేశంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, షఫీ, త్యాగరాజు, కిరణ్, అఖిల్, షఫీ పాల్గొన్నారు.

ఫాస్ట్‌ట్రాక్ కోర్టును తరలించొద్దు

ప్రజాశక్తి - కడప

ఫాస్ట్ ట్రాక్ కోర్టును తిరుపతికి బదిలీ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 145ను వెంటనే రద్దు చేయాలని చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు బహిరంగ లేఖ విడుదల చేసింది. న్యాయవాదుల రిలే దీక్షల శిబిరం వద్ద శనివారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఈ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే జీవో నెంబర్ 145 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు రిలే దీక్షలు చేపట్టి కోర్టు విధులను కూడా బహిష్కరించారని తెలిపారు. స్థానికంగా ఉన్న ఫాస్ట్ ట్రాక్ కోర్టును తిరుపతి జిల్లాకు బదిలీ చేయడం వల్ల కాక్షిదారులు, న్యాయవాదులు, సంబంధిత అధికారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

కొనసాగుతున్న కానిస్టేబుళ్ల దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా కడప ఉమ్మడి జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కడప నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో దేహదారుఢ్య పరీక్షలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం 600 మంది అభ్యర్థులకు గాను 373 మంది పరీక్షలకు హాజరయ్యారు. 229 మంది క్వాలిఫై అయ్యారు కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి బి.రమణయ్య, డిఎస్‌పిలు, సిఐలు, ఆర్‌ఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

దశల వారీగా హామీల అమలు

ప్రజాశక్తి-కడప అర్బన్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ దశలవారీగా అమలు చేస్తుందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ద్వారకా నగర్‌లో ఆయన నివాసంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా జూన్‌లో తల్లికి వందనం, ఉగాదికి మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం అమలు చేస్తామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం అప్పుల పాపాలు చెల్లించే పరిస్థితుల్లో ఉండి, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా చంద్రబాబు నడిపిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం 13 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, ప్రజలపై పెనుబారం వేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెలలో జిల్లాలో పర్యటిస్తారని, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తారన్నారు.

మొక్కుబడి!

ప్రజాదృష్టి

జిల్లాలో కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూ శాస్త్ర శాఖా మంత్రి జిజేంద్రసింగ్ పర్యటన మొక్కుబడి పర్యటనను తలపించింది. ఆస్పిరేషన్ బ్లాక్ కింద ఎంపికైన జిల్లాలోని చింతకొమ్మదిన్నె మండల పర్యటనలో భాగంగా డ్రోన్‌ల పరిశీలన మినహా ఎటువంటి సామాజిక హితం నెరవేరలేదని చెప్పవచ్చు. అనంతరం జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని గండికోట ప్రాజెక్టు సందర్శన మినహా ఎటువంటి ప్రజోపయోగ కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాల్లేవు. ప్రధాని మోడీ కార్యాలయానికి సన్నిహితుడైనప్పటికీ జిల్లాకు ఎటువంటి ప్రయోజనమూ చేకూరని పరిస్థితి కనిపించింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సలహా ఇవ్వడం మినహా ఎటువంటి ప్రయోజనం లభించని వైనం విస్మయాన్ని కలిగించింది. ప్రధాని మోదీ కార్యాలయానికి సన్నిహితుడనే ప్రచారం చేసుకున్న జమ్మలమడుగు ఎమ్మెల్యే ఎటువంటి ప్రయోజనాన్ని సాధిం చలేకపోవడం నిరుత్సాహాన్ని కలిగించింది. జిల్లాకు చెందిన టిడిపి, బిజెపి, జనసేన కూటమి నేతలు జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఆవశ్య కతను వివరించడం, ఆ ప్రాంతాన్ని సందర్శింపజేయడం, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంపై ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడిని వివరించి సాను కూలతను రాబట్టుకునే ప్రయత్నం చేసి ఉండాలి. కానీ ఇటువంటి ప్రయత్నం చేయడంలో కూటమి నాయకులు విఫలమయ్యారని చెప్పవచ్చు. జిల్లాకు చెందిన కూటమి నాయకులు, జిల్లా అధికార యం త్రాంగం ఆయనకు ప్రదక్షిణలు చేయడం ఆశ్చర్యాన్ని కలిగించింది. కేంద్ర మంత్రి జిల్లా పర్యటనకు ఎందుకు వచ్చారు. ఆయన శాఖ పరిధిలో ఏమి పరిశీలన చేశారు. జిల్లాకు ఎటువంటి ప్రయోజనం సిద్ధించిందని పరిశీలన చేసుకుంటే తీవ్ర నిరుత్సాహాన్ని మిగిల్చింది. బిజెపి నేతలు పదవులు పొందడంలో ముందు వరుసలో ఉండటం మినహా దేశానికి ఎటువంటి ఉపయోగం లేకపోవడం గమనార్హం. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి సర్కారుకు చెందిన రాష్ట్ర వైద్యశాఖా మంత్రి సత్య కుమార్ జిల్లాలోని పులివెందుల, మదనపల్లి మెడికల్ కళాశాలల ప్రవేశాలకు అనుమతి పొందడంలో విఫలం కావడం తెలిసిందే. ఆయన నిర్వహించిన ఘనకార్యం మరువక ముందే మరో కేంద్ర మంత్రి ఇటువంటి తరహా ఘన కార్యాన్ని తలపించేలా పర్యటి ంచడం విస్మయాన్ని కలిగిస్తోంది. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల్లో తరగ తుల నిర్వహణకు మోకాలడ్డిన కారణంగా వందలాది మంది మెడి కల్ సీట్లు కోల్పోయిన వైనాన్ని మరుకమునుపే ఇటువంటి పేలవ పర్యటన తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించింది. నాటి తరహా చందంగా తాజాగా కేంద్ర మంత్రి జిజేంద్రసింగ్ మూడ్రోజుల పర్యటనను పోల్చు కోవచ్చునడంలో సందేహం లేదు. గండికోట ప్రకృతి శోయగాలను ఆస్వాదించడం మినహా ఆయన పర్యటనలో ఏమీ లేదనే వాదన విని పిస్తోంది. కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ పరిధిలో గండికోట అభివృ ద్ధికి తన వంతు తోడ్పాటు అందించి ఉంటే బాగుండేది. ఆయన మంత్రిత్వశాఖ పరిధిలో జిల్లా అభివృద్ధికి సంబంధించి ఎటువంటి ప్రయోజనం లభించకపోవడం తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించిందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి - కడప

భారతదేశ ప్రజలకు అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని, మంత్రివర్గం నుండి అమిత్ షాను తొలగించాలని ఎఐసిసి కో-ఆర్డినేటర్ ఎస్.ఎ. సత్తార్, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా కార్యాలయంలో 'రాజ్యాంగంపై, అంబేద్కర్ పై మనువాదుల దాడులు.' అనే విషయంపై చర్చా వేదిక నిర్వహి ంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు అఫ్జల్ ఖాన్, కడప నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బండి జకరయ్య, ఉక్కు ఐక్యవేదిక నాయకులు నారా యణరెడ్డి, అఖిలపక్ష కన్వీనర్-సి ఆర్ వి ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీనివాసులు, బిఎస్‌పి నాయ కులు-గురప్ప, లోక్ సత్తా పార్టీ నాయకులు-దేవర కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజుద్దీన్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్యామలాదేవి, గౌరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనువాద పార్టీలు లౌకిక రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు పన్నుతున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగానే దళితులు, మైనారిటీలపై దేశవ్యాప్తంగా దాడులు చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్యులరిస్టులు, కమ్యూనిస్టులు, అంబేద్కర్ లిస్టు వాదులను శత్రువులుగా పరిగణించి మను వాదులు ముప్పేటదాడి చేస్తున్నారు అన్నారు. భారతదేశమే కాకుండా ప్రపంచం గర్వించదగ్గ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అత్యున్నతమైన పార్లమెంటులో హోం మంత్రి అమిత్ షా అణనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రధాని నరేంద్ర మోడీ ఆ వ్యాఖ్యలను సమర్పించడం అంత్యంత దారుణమని వాపోయారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమా పణలు చెప్పాలని పార్లమెంటు వద్ద శాంతియుతంగా నిరస స్తున్న ఇండియా కూటమి నాయకులపై తప్పుడు కేసులు బనాయించడం దారుణం అన్నారు. అమిత్ షాను మంత్రి వర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే అంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. తెలిపారు.

ప్రీస్కూల్ విద్యపై అవగాహన

ప్రజాశక్తి అట్లూరు : సోమేశ్వరపురంలోని అంగన్వాడీ పాఠశాలలో ఇసిసిఇ డే పర్వన్లకు ప్రీ స్కూల్ విద్యపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపం ర్వైజర్ ఎ. విజయమ్మ, ప్రీస్కూల్‌లో ఉపయోగించే ఆట వస్తువు లను ఉపయోగించి ఆట, పాటలతో చిన్నారులకు విద్యను నేర్పిం చారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తులసమ్మ, ఆయా అనూష పాల్గొన్నారు.

న్యాయవాదుల పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి - కడప

కడపలో న్యాయవాదులు ఫాస్ట్ ట్రాక్ కోర్టును తిరుపతికి బదిలీ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 145 ను వెంటనే రద్దు చేయాలని చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు నిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ. గఫూర్ అన్నారు. శనివారం కడపకు వచ్చిన గఫూర్‌ను కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బొగ్గుల గుర్రప్ప నాయుడు కలిసి జీవో నెంబర్ 145 ను రద్దు చేసే విధంగా చూడాలని వినతి పత్రం సమర్పించారు.

పివి రాఘవరెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

వైసిపి జనరల్ సెక్రటరీగా రాఘవరెడ్డి

ప్రజాశక్తి - ఖాజీపేట

వైసిపి మైదుకూరు నియోజకవర్గం జనరల్ సెక్రటరీగా అగ్రహార సహకార సంఘం మాజీ అధ్యక్షులు పివి రాఘవరెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. ఈ సందర్భంగా శనివారం రాఘవరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో పదవిని అప్పగించిన పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పక న్యాయం జరుగుతుందన్నారు. కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాఘవరెడ్డిని వైసిపి మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీ మోహన్‌రెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి జి.నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.

వామికొండ జలాశయంలో చేపల వేటకు వేలం

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని మాదన్నగారిపల్లె గ్రామ పంచాయతీ వామికొండ జలాశయంలో చేపల వేటకు సంబంధించి శనివారం మైలవరం మత్స్యశాఖ అధికారి కిరణ్‌కుమార్ కొలవలి గ్రామ సచివాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాట రూ.1,59,200కాగా, కొలవలి గ్రామానికి చెందిన తులశయ్య రూ.1,60వేలకు వేలం దక్కించుకున్నారని తెలిపారు. తులశయ్య చేపల వేటకు హక్కు ఈ ఏడాది జూన్ 30 వరకు ఉంటుందన్నారు. వేలం కార్యక్రమంలో వివోఏ మల్లీశ్వరి, నరసింహులు, నాయకులు గోపాలకృష్ణ, వినోద్, విజయ్ పాల్గొన్నారు.

డీలర్ల నియామకానికి ప్రకటన

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని 26 రేషన్ షాపులకు సంబంధించి శాశ్వత డీలర్లను నియమించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు శనివారం తహశీల్దార్ వరద కిషోర్‌రెడ్డి తెలిపారు. ఓబుళాపురం (ఒసి) మహిళ, కొర్రపాడు (ఒసి), గంగదేవిపల్లె (ఎస్సీ), మంగపట్నం (ఒసి) మహిళ, శెట్టివారిపల్లె (బిసి ఎ), కోడిగాండ్లపల్లె (ఒసి) మహిళ, చింతకుంట (ఒసి), యామవరం (ఒసి), బొందకుంట (ఎస్టీ) మహిళ, బదుగువారిపల్లె (ఎస్టీ), దేనేపల్లె (బిసి), ఉప్పలూరు (బిసి బి), నల్లబల్లె (ఈడబ్ల్యుఎస్), చిన్నదుద్యాల (ఒసి), వెల్లుగొల్ల (బిసి డి) మహిళ, ఉప్పలూరు (సోంపల్ల_బిసి బి) మాదన్నగారిపల్లె (బిసి ఇ), రాజోలు గురువాయపల్లె (ఒసి) మహిళ, కొత్తపల్లె (బిసి ఎ), కొనిరెడ్డిపల్లె (బిసి బి), ముద్దనూరు 28 (ఎస్సీ), 29 (ఒసి) మహిళ, 30 (బిసి ఎ), 31షాపు (ఒసి), చెన్నారెడ్డి పల్లె (ఒసి)లకు కేటాయించారని వివరించారు. అర్హులైన వారు రిజర్వేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. 18నుంచి 40ఏళ్ల ఉండాలన్నారు. ఈనెల 8లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల17న పరీక్ష ఉంటుందని వరద కిషోర్‌రెడ్డి పేర్కొన్నారు.

దోమల నివారణకు ఆయిల్ బాల్స్

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మండలంలోని నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తుమ్మలపల్లె, జయమ్మ కాలనీలో నీరు నిలిచిన ప్రదేశంలో దోమల నివారణకు శనివారం ఆయిల్ బాల్స్ వదిలినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైన ఆయిల్ బాల్స్ తయారు చేయించామన్నారు. దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ఆయిల్ బాల్స్ వేయించినట్లు ఆయన వివరించారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తాచెదారం మురికి కాల్వల్లో ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని సిద్దయ్య సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సునీత, ప్రశాంతి, ఆశా కార్యకర్తలు సురేఖ, పద్మావతి పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఆదినారాయణరెడ్డి

హిమకుంట్ల విద్యార్థుల నిజాయితీ

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని హిమకుంట్ల హైస్కూల్ విద్యార్థులు నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. విద్యార్థులకు గత నెల 23న తాడిపత్రి దగ్గర వెంకటరెడ్డిపల్లెకు చెందిన ఆది నారాయణరెడ్డి సింహాద్రిపురం మండలం చెర్లోపల్లిలో వివాహం చేసుకుని, మలిపల్లెకి బస్సులో తాడిపత్రి వెళుతుండగా సింహాద్రిపురం బస్సులో బంగారు బ్రాస్‌లెట్ పోగొట్టుకున్నారు. అదే బస్సులో ప్రయాణిస్తున్న హిమకుంట్ల హైస్కూల్ పదవ తరగతి చదువుతున్న వసుధ, స్పందనకు ఆ బ్రాస్‌లెట్ దొరికింది. వారు వెంటనే దాన్ని ఆ వ్యక్తిని గుర్తించి అప్పగించారు. ఆ మేరకు శనివారం ఆదినారాయణరెడ్డి స్కూల్ ప్రార్థన సమయంలో పాఠశాలకు వచ్చి వసుధ, స్పందనకు కృతజ్ఞతలు చెప్పారు. నిజాయితీ క్రమశిక్షణ నేర్పిన ఉపాధ్యాయులను అభినందించి, విద్యార్థులకు చిరు కానుక అందజేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాలికల నిజాయితీని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ

వేంపల్లె : రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ పవర్ లిఫ్టింగ్ పోటీలో వేంపల్లె జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం నారాయణమ్మ తెలిపారు. గత నెల 22, 23 తేదీల్లో విజయవాడ కృష్ణలంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలో తమ పాఠశాల 9వ తరగతి విద్యార్థి గగ్గిత శివాని అండర్-17, 47కిలోల విభాగంలో బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారు. తమ పాఠశాల విద్యార్థి ప్రతిభ పట్ల ప్రధాన ఉపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కార్నర్

నీటిలో మునిగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని రోటరీ సమీపంలో ఆవులను తోలేందుకు వంకలో దిగిన కపరి ముస్తఫా(70) శనివారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. కదిరి గ్రామానికి చెందిన ముస్తఫా రెండేళ్ల నుంచి పులివెందులలోని సుబ్బ హ్యాండ్ దగ్గర పశువులు మేపుతూ ఉన్నాడు. రోజూ మాదిరిగానే పశువులను మేపేందుకు ముస్తఫా రోటరీపురం సమీపంలోకి వెళ్లాడు. అక్కడ పశువులు వంకలోకి దిగాయి. వాటిని తోలేందుకు వంకలోకి ముస్తఫా దిగడంతో ఈతరాక చనిపోయాడు. ఎస్ఐ విష్ణు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదవశాత్తు గల కారణాలను ఆరా తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మృతిచెందిన ముస్తఫా

'మధ్యాహ్న భోజనం' వినియోగించుకోవాలి : ఎమ్మెల్సీ

మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

మైనార్టీ బాలికలు ఇంటర్ తర్వాత ఉన్నత చదువులతో చెప్పుకోదగ్గ స్థాయిలో నిలవాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రయోజకులుగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకం వల్ల విద్యార్థులకు సమయం వృథా కాదని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ.. ప్రణాళికబద్ధంగా విద్యను అభ్యసించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. గతంలో ఉర్దూ జూనియర్ కళాశాల ల్యాబ్‌లో పరికరాలు కోసం రూ.15 లక్షలు నిధులను కలెక్టర్‌తో మంజూరు చేయించానని తెలిపారు. ఆర్‌జెడి, కళాశాల ప్రిన్సిపల్ రవి, ఎంపిడిఒ కుళాయమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ అర్జునరావు, ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్, టిడిపి నేతలు జివి రమణ, డివి సుబ్బారెడ్డి, జయచంద్రారెడ్డి, పోతిరెడ్డి శివ, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, అధ్యాపకులు, టిడిపి నేతలు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : మనిషి ఉన్నత స్థానానికి వెళ్లాలంటే చదువే మార్గమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎస్‌సిఎన్ఆర్, ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో డొక్క సీమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కమాల్‌బాషా, మీగడ చంద్ర, చింపిరి అనిల్‌కుమార్, మాజీ కౌన్సిలర్ అమీర్‌బాషా, వద్ది బాలుడు, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, రోజీ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు బాబా, కళాశాల ప్రిన్సిపల్, ఎంపిడిఒ, ఎంఇఒలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్: ఏ విద్యార్థీ ఆకలితో ఉండరాదని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, కూటమి నాయకులు నాగేశ్వరరెడ్డి, గొనా పురుషోత్తమ్‌రెడ్డి, పొన్నతోట శ్రీను, మల్లి, ఐఎల్ చిన్నా, నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

చక్రాయపేట : చక్రాయపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ప్రిన్సిపల్ షేక్ రంతుబాషా ఆధ్వర్యంలో ప్రారంభించారు. తహశీల్దార్ విజయకుమారి, ఎంపిడిఒ రాజశేఖర్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆజాద్ వలి, ఎంఈఓ-2 రవికుమార్, చక్రాయపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామాంజులు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ విజయకుమార్ నాయక్, విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

సింహాద్రిపురం : ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడిఒ కృష్ణమూర్తి సూచించారు. సింహాద్రిపురంలోని వైఎస్ రాజారెడ్డి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరిబాబు, ప్రిన్సిపల్ స్వర్ణలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొండాపురం : కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మధ్యాహ్నం డొక్కా సీమ్మ భోజనం పథకాన్ని ఎంపిడిఒ నాగప్రసాద్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఇఒ-1 ఓబులేసు, ఎంఇఒ-2 రామయ్య, అధ్యాపకులు కమ్మగిరి రవికుమార్, మహబూబ్ బాషా, జయకర్ పాల్గొన్నారు.

తొండూరు : తొండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

బయట వ్యక్తుల ప్రవేశంపై ఆందోళన.. టోల్‌గేట్, సర్వీస్ రోడ్డుపై, కెసి కెనాల్ స్థలం ఆక్రమణపై రచ్చరచ్చ

ప్రజాశక్తి-చెన్నూరు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం సభాభవనంలో నిర్వహించిన మం డల సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో బయట వ్యక్తులు ప్రవేశించడం, నేషనల్ హైవే అధికారి సాధన సమాధానం చెప్పకపోవడం, చెన్నూరు కెసి కెనాల్ పక్కనే స్థలం నూతన గృహం నిర్మించడం వంటి వాటిపై జరిగిన చర్చలతో పరిస్థితి గందరగోళంగా తయారైంది. . శనివారం మండలాధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలపై చర్చ జరుగుతుండగా బయటి నుంచి వచ్చిన వ్యక్తులు సమావేశంలో కూర్చోవడం, కేసి కెనాల్ స్థలం పక్కన రహదారికి అడ్డంగా గృహం నిర్మించడంతో దానిపై వారు కెసి కెనాల్ అధికారులను నిలదీశారు. అది మా పరిధిలో లేదని మరి చెప్పడంతో సమావేశంలో రసాభాస మారింది. పంచాయతీ అధికారి, రెవెన్యూ అధికారి, కెసి కెనాల్ అధికారులు స్థలం సమస్యపై సమన్వయం చేసుకొని దాని పరిష్కరించాలని ఎంపిపి సురేష్ యాదవ్ సూచించారు. బయట వ్యక్తులు సమావేశ మందిరంలో ప్రవేశించినా ఎంపిడిఒ కిరణ్ మోహన్‌రావు చూస్తూ ఊరుకున్నారే తప్ప కానీ వారిని బయటికి పంపలేదు. బయట వ్యక్తులు రావడం ఎప్పుడు లేదని ఇదేమి సంస్కృతమే ప్రజా ప్రతినిధులు అధికారులు గుసగుసలాడారు, అనంతరం హైవేపై చర్చ జరుగుతుండగా ఈ అంశం తన పరిధిలో లేదని పీడీ చర్చించాలని అన్నారు. టోల్‌గేట్ టోల్ ఫ్రీ రాబడుతున్నారే తప్ప ప్రజలకు సరైన సౌకర్యం కల్పించడం లేదని, చెన్నూరు వద్ద సర్వీస్ రోడ్డు నిర్మించలేదని, క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు సక్రమంగా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజా ప్రతినిధులందరూ ఒక్కసారిగా ముక్తకంఠంతో ప్రశ్నించారు. అందుకు ఎంపిడిఒ జవాబు చెప్పకపోవడంతో 15 రోజుల లోపల సమ స్యకు పరిష్కారం చూపకుంటే ప్రజా ప్రతినిధులు అందరూ ధర్నా చేస్తామని హెచ్చరించారు. కొత్త రోడ్డుకు ఇరువైపులా బస్సులు సెంటర్ నిర్మించాలని పలువురు ప్రజాప్రతినిధులు హైవే అధికారుల దృష్టికి తెచ్చారు. ఉప్పరపల్లి ఎంపిటిసి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన మొక్కలకు కంచె ఏర్పాటు చేయాలని సభ దృష్టికి తెచ్చారు, పలు శాఖల అధికారులు సమావేశానికి రాకపోవడంపై ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేసి వారికి నోటీసులు ఇవ్వాలని అధికారులను కోరారు సమావేశంలో మండల వైస్ ప్రెసిడెంట్ ఆర్ చిన్న, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వెంకట సుబ్బారెడ్డి, ముమ్మడి సుదర్శన్ రెడ్డి, సొంతం నారాయణరెడ్డి, కళ్యాణ్, ఇఒపిఆర్‌డి గంగనపల్లి సురేష్ బాబు, డిప్యూటీ తహశీల్దార్ వెంకటరమణ, ఆర్డబ్ల్యూఎస్ ఉమామహేశ్వరరావు, ఎంఇఒలు గంగిరెడ్డి సునీత, డాక్టర్ చెన్నారెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రజాప్రతినిధి

ప్రతిభ చూపిన విద్యార్థులతో చైర్మన్, డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్

నాగార్జున మోడల్ స్కూల్లో స్పోర్ట్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని మారుతీ నగర్‌లో ఉన్న నాగార్జున మోడల్ స్కూల్‌లో శనివారం స్పోర్ట్స్ స్ప్రెక్టా పేరుతో క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్కూల్ డైరెక్టర్ ఎం.భానేష్ సాయి రెడ్డి, చైర్మన్ ఎం.శివ శంకర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఒలంపిక్ తరహాలో క్రీడాజ్యోతిని వెలిగించారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు ఈ జ్యోతిని ముఖ్య అతిథులకు అందజేశారు. స్పోర్ట్స్ డే ప్రారంభ సూచికగా చైర్మన్, డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్ తెల్ల పావురాలను గాలిలోకి ఎగురవేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు అనంతరం క్రీడా పోటీల్లో విజేతలను సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ కృష్ణవేణి, సమీరా, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

1 నుంచి మార్కెట్ యార్డ్‌లో ఈనామ్ అమలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మార్కెట్ యార్డ్‌లో చీనీ కాయల క్రయవిక్రయాల్లో ఈనామ్ అమలుకు అంగీకారం తెలిపారు. కలెక్టర్ శ్రీధర్, వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు విజయ సునీత ఆదేశాల మేరకు పులివెందులలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు సి.రామాంజనేయులు అధ్యక్షతన ఈనామ్ అమలుపై చీనీ కాయల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనామ్ అమలు చేయడవం వల్ల వ్యాపారంలో పారదర్శకత ఉంటుందన్నారు. రైతుల చీనీ దిగుబడులకు మంచి ధర లభిస్తుందని వివరించారు. ఫిబ్రవరి ఒకటి నుంచి పులివెందుల మార్కెట్ యార్డ్‌లో ఈనామ్ అమలవుతుందన్నారు. ఆ మేరకు సదుపాయాలు ఏర్పాటుకు చర్చించారు. కార్యక్రమంలో బి.శ్రీకాంత్ రెడ్డి, ప్రాంతీయ ఉప మార్కెటింగ్ సంచాలకులు జి ఆజాద్ అలీ, జిల్లా వ్యవసాయ, వాణిజ్య మార్కెటింగ్ అధికారి, వి శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి, వ్యాపారులు పాల్గొన్నారు.

వాహనాల ద్వారా రేషన్ బియ్యం సరఫరా వద్దు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వాహనాల ద్వారా రేషన్ బియ్యం సరఫరా వద్దని ప్రజలు కోరుతున్నారని టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధికార ప్రతినిధి ఆకుల ప్రసాద్ తెలిపారు. ఆ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇంటింటికి రేషన్ సర్వే చేయడం వల్ల ప్రజలు పనులు వదులుకొని రేషన్ కోసం ఎదురు చూడాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రేషన్ షాపులు ఏర్పాటు చేయడం వల్ల రాత్రి 9 గంటల వరకు సరుకులు తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు.

పిల్లలకు సమతుల్య ఆహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - వేంపల్లె

పిల్లలకు సమతుల్య ఆహారం ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వర్ణలత ఆదేశించారు. స్థానిక శ్రీరాంనగర్ కాలనీలో శనివారం అంగన్వాడీ కేంద్రంలో ఇసిసిఇ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఆరేళ్లు వచ్చే వరకు మెదడు 85 శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వాలని సూచించారు. గర్భిణులు కూడా ఆరోగ్య సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. రక్తహీనత నివారణకు ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తినాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లలను ప్రతి రోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె తల్లులకు కోరారు. కార్యక్రమంలో పద్మావతి, అంగన్వాడీ ఉపాధ్యాయులు, హెల్పర్, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి : జడ్జి

ప్రజాశక్తి - చక్రాయపేట

గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి షేక్ పై జున్నీసా పేర్కొన్నారు. మండలంలోని గంగారపు వాండ్లపల్లి గ్రామంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో న్యాయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ప్రతి చిన్న సమస్యకు గలాటాలు చేసుకుని కేసులు పెట్టుకోవద్దన్నారు. సమ స్యలను పరిష్కరించుకోవాలన్నారు. ప్రతినిత్యం చట్టాలతో ప్రతి పౌరుడు జీవించాల్సి ఉంటుందని తెలిపారు. పేద ప్రజలకు ఉచిత న్యాయ సహాయం చేస్తామన్నారు. విభిన్నప్రతిభావంతులు, మతిస్థిమితం లేనివారికి కూడా ఉచిత న్యాయ సహాయం చేస్తామని తెలిపారు. పౌరులు చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన కేసులు నమోదవుతాయని హెచ్చరించారు. సివిల్, క్రిమినల్ కేసుల్లో రాజీనే ఉత్తమ రాజమార్గమని ఆమె వివరించారు. తహశీల్దార్ విజయకుమారి, ఎఎస్ఐ నాగరాజు, అడ్వకేట్ చెన్నకృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.

గౌతమి మహిళా కళాశాలలో టెక్ ఫెస్ట్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

గౌతమి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం 2025 జాతీయ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొద్దుటూరు పరిధిలోని గౌతమి మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొద్దుటూరు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ట్రిపుల్ ఇ విభాగ అధిపతి కె.మంజునాథ్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్స్ విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ టెక్ ఫెస్ట్‌ను నిర్వహిస్తారన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల నైపుణ్యం పెంపొందుతుందన్నారు. కార్యక్రమానికి వివిధ పాలిటెక్నిక్ కళాశాలల నుంచి దాదాపు 300 మందికిపైగా విద్యార్థులు విచ్చేశారు. వివిధ అంశాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టరు నాగూరు, రవీంద్రారెడ్డి, ప్రిన్సిపల్ వై.ప్రకాష్‌రావు, కో-డైరెక్టర్ శైలూష, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామసుబ్బమ్మ, వివిధ విభాగ అధిపతులు మహమ్మద్ జాబిర్, కోటేశ్వరరావు, విజయమ్మ, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

నిరుద్యోగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - కడప అర్బన్

సీడ్ ఏపీ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ యువత నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలోని అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీ నిరుద్యోగ యువత (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు, జైనులు) తమ వివరాలను https://seedap.ap.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌పోర్టేషన్, కెరీర్ కౌన్సెలింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు సంబంధిత నకలు జతచేసి మూడు కాపీలను కార్యనిర్వాహక సంచాలకులు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, 'డి' బ్లాక్, న్యూ కలెక్టరేట్, కడపలో అందజేయాలని తెలిపారు.

గండి క్షేత్రంలో జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, అధికారులు

అంజన్న సన్నిధిలో జడ్‌పి సిఇఒ

ప్రజాశక్తి - చక్రాయపేట

గండి వీరాంజనేయ స్వామిని శనివారం జడ్‌పి సిఇఒ సి. ఓబులమ్మ దర్శించుకున్నారు. ముందుగా ఆమెకు ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రస్తుతం గండి క్షేత్రంలో భక్తులకు 50 వేల లీటర్ల సామర్థ్యంతో నీటి ట్యాంక్ మాత్రమే ఉంది.. భక్తాదుల సౌకర్యార్థం లక్ష లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకు అవసరమని ఆలయ నిర్వాహకులు కోరారు. ఆ మేరకు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయాలన్నారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించారని దేవస్థాన ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రాజశేఖర్‌రెడ్డి, చక్రాయపేట పంచాయతీ సెక్రటరీ విజయ్‌కుమార్ నాయక్, ప్రధాన అర్చకుడు వి కేసరి, ఆలయ వేద పండితుడు ఎం రామ్మోహన్ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ

ప్రజాశక్తి - వేంపల్లె

బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

అంధులకు ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ అని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాంగ్రెస్ నాయకులు బ్రెయిలీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 25 కోట్ల మంది దృష్టి లోపంతో బాధపడుతున్నారని తెలిపారు. 6 చుక్కల లిపిని కనుగొని అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు బ్రెయిలీ అన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకమని తులసిరెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, వినయ్ పాల్గొన్నారు.

జిఒలు తెలుగులో తేవాలనే నిర్ణయం హర్షణీయం

జిఒలు ఇకపై ఆంగ్లంతోపాటు తెలుగులో కూడా అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. 90 శాతంపైగా ప్రజలు తెలుగులో మాట్లాడుతారని తెలిపారు.అలాంటి రాష్ట్రంలో జిఒలు ఇంత వరకు తెలుగులో అందుబాటులో లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ పాలనలో జిఒలు కీలకమన్నారు. తెలుగు భాషాభివృద్ధిలో ఈ నిర్ణయం ఒక ముందడుగు వంటిదన్నారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైసిపి ప్రభుత్వం జారీ చేసిన జిఒ 85ను చంద్రబాబు ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. పాఠశాల విద్యలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను కొనసాగించాలని కోరారు. ఏ మాధ్యమంలో చదవాలన్నది విద్యార్థి, తల్లిదండ్రుల ఇష్టాలపై ఆధారపడి ఉంటుం దన్నారు. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత విద్యా, ఉద్యోగాలలో 3 నుంచి 5 శాతం అదనపు మార్కులు కలపాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

బ్రాంచి ఆఫీసు: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.18/360, మొదటి అంతస్థు, డిసి రోడ్డు, HDFC బ్యాంక్ పైన, వైయస్ఆర్ కడప-516001, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 08562-244779, 645589

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి చిరునామా: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత ఋణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. ఋణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక ఋణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. ఋణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని ఋణగ్రహీతలకు సూచించటమైనది.

స్థిరాస్తి వివరములు

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00867711/1076826, **ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ బీరం గంగాధర్, తండ్రి: గంగయ్య, సర్వే నెం.1023, డి.నెం.5/355, యర్రమచ్చుపల్లి గ్రామం, కొప్పర్తి, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003 & శ్రీమతి బీరం నాగసుబ్బమ్మ, భర్త: గంగాధర్, సర్వే నెం.1023, డి.నెం.5/355, యర్రమచ్చుపల్లి గ్రామం, కొప్పర్తి, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003, **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ కాటిగల్ల నాగరాజు, తండ్రి: కాటయ్య, డి.నెం.5/384, యర్రమచ్చుపల్లి గ్రామం, కొప్పర్తి, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003. **డిమాండ్ నోటీసు తేది:** 20-10-2023, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,04,251/- (ఒక లక్ష నాలుగువేల రెండువందల యాభైఒక్క రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**30-12-2024, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, సర్వే నెం.1023, డి.నెం.5/355, యర్రమచ్చుపల్లి గ్రామం, కొప్పర్తి, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003 లోని 209 చ॥అడుగుల విస్తీర్ణములోని ఆస్థికి హద్దులు: ఉత్తరం: రాస్తా, దక్షిణం: భాస్కర్ రెడ్డి భూమి, తూర్పు: రోడ్డు, పడమర: సుబ్బారాయుడు స్థలం.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00793759/964906, **ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ బుక్కె రవీంద్రనాయక్, తండ్రి: తులసీ నాయక్, సర్వే నెం.73/1, సమీప డి.నెం.103/17, ఎయల్ కాలని, ఊటుకూరు గ్రామం, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003 & శ్రీమతి బుక్కె అరుణ, భర్త: రవీంద్ర నాయక్, సర్వే నెం.73/1, సమీప డి.నెం.103/17, ఎయల్ కాలని, ఊటుకూరు గ్రామం, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003, **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ ముద్దె కృష్ణమూర్తి నాయక్, తండ్రి: ఓకైల్ నాయక్, డి.నెం.103/50, ఎయల్ కాలని, ఊటుకూరు గ్రామం, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,37,811/- (ఒక లక్ష ముప్పైఏడువేల ఎనిమిదివందల పదకొండు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**31-12-2024, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, సర్వే నెం.73/1, సమీప డి.నెం.103/17, ఎయల్ కాలని, ఊటుకూరు గ్రామం, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003 లోని 97 చ॥అడుగుల విస్తీర్ణములోని ఆస్థికి హద్దులు: ఉత్తరం: రాస్తా, దక్షిణం: శ్రీనివాసులు గారి ఇల్లు, తూర్పు: పి. లక్ష్మీనారాయణ గారి ఇల్లు, పడమర: శంకరయ్య గారి ఇల్లు.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00882395/1105017, **ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ బిట్టి రమణయ్య, తండ్రి: పుల్లయ్య, సర్వే నెం.281, సమీప డి.నెం.2/224, బొగ్గలపల్లి గ్రామం, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003 & శ్రీమతి బిట్టి ఉమాదేవి, భర్త: రమణయ్య, సర్వే నెం.281, సమీప డి.నెం.2/224, బొగ్గలపల్లి గ్రామం, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003, **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ దుంపలగట్టు ఓబులేసు, తండ్రి: ఓబులేసు, డి.నెం.2/152, బొగ్గలపల్లి గ్రామం, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,23,238/- (ఒక లక్ష ఇరవైమూడువేల రెండువందల ముప్పైఎనిమిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**31-12-2024, **స్థిరాస్తి వివరములు:** సర్వే నెం.281, సమీప డి.నెం.2/224, బొగ్గలపల్లి గ్రామం, చింతకొమ్మదిన్నె, కడప, ఎ.పి-516003 లోని 30 చ॥అడుగుల విస్తీర్ణములోని ఆస్థికి హద్దులు: ఉత్తరం: లక్ష్మయ్య ఇల్లు, దక్షిణం: శ్రీనివాసులు గారి ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: వెంకటయ్య గారి ఇల్లు.

వ.నెం.4, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00706477/863323, **ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ పోకల సుధాకర్ రెడ్డి, తండ్రి: వెంకట సుబ్బారెడ్డి, సర్వే నెం.1194, డి.నెం.1-144, యస్‌సి కాలని, దుంపలగట్టు, ఖాజీపేట, కడప, ఎ.పి & శ్రీమతి పోకల సుబ్బలక్ష్మమ్మ, భర్త: సుధాకర్ రెడ్డి, సర్వే నెం.1194, డి.నెం.1-144, యస్‌సి కాలని, దుంపలగట్టు, ఖాజీపేట, కడప, ఎ.పి, **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ యంద్ర రమణ చంద్రారెడ్డి, తండ్రి: శ్రీ రాములరెడ్డి, డి.నెం.1-155, యస్‌సి కాలని, దుంపలగట్టు, ఖాజీపేట, కడప, ఎ.పి-516163. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,54,803/- (ఒక లక్ష యాభైనాలుగువేల ఎనిమిదివందల మూడు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**02-01-2025, **స్థిరాస్తి వివరములు:** సర్వే నెం.1194, డి.నెం.1-144, యస్‌సి కాలని, దుంపలగట్టు, ఖాజీపేట, కడప, ఎ.పి లోని 167 చ॥అడుగుల విస్తీర్ణములోని ఆస్థికి హద్దులు: ఉత్తరం: వెన్నపూస ప్రసాద్ కుమార్ రెడ్డి గారి ఇల్లు, దక్షిణం: పెద్ద సుబ్బారెడ్డి గారి ఇల్లు, తూర్పు: పోకల వెంకట సుబ్బారెడ్డి, పడమర: రోడ్డు.

వ.నెం.5, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00843350/1040584, **ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ చెప్పలి రెడ్డియ్య, తండ్రి: సుబ్బారాయుడు, సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/210, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162 & శ్రీమతి చెప్పలి సాలమ్మ, భర్త: సుబ్బారాయుడు, సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/210, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ నెలటూరు వెంకటేష్, తండ్రి: వెంకటయ్య, డి.నెం.14/254, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,09,401/- (ఒక లక్ష తొమ్మిదివేల నాలుగువందల ఒక్క రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**02-01-2025, **స్థిరాస్తి వివరములు:** సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/210, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162 లోని 83 చ॥అడుగుల విస్తీర్ణములోని ఆస్థికి హద్దులు: ఉత్తరం: రాస్తా, దక్షిణం: గవర్నమెంట్ స్థలం, తూర్పు: యన్.లక్ష్మయ్య గారి ఇల్లు, పడమర: జి.సిద్ధమ్మ గారి ఇల్లు.

వ.నెం.6, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00830917/1030685, **ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ చిలక జయరాజు, తండ్రి: జయన్న, సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/2-ఎ, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162 & శ్రీమతి చిలక వెంకట రమణమ్మ, భర్త: జయరాజు, సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/2-ఎ, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162 **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ తుమ్మలూరు వెంకటేష్, తండ్రి: వెంకటయ్య, డి.నెం.14/12, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162. **డిమాండ్ నోటీసు తేది:** 20-10-2023, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,13,686/- (ఒక లక్ష పదమూడువేల ఆరువందల ఎనభైఆరు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**02-01-2025, **స్థిరాస్తి వివరములు:** సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/2-ఎ, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162 లోని 63 చ॥అడుగుల విస్తీర్ణములోని ఆస్థికి హద్దులు: ఉత్తరం: రాస్తా, దక్షిణం: యస్. సురేంద్ర గారి ఇల్లు, తూర్పు: సుబ్బారాయుడు గారి ఇల్లు, పడమర: సి. యల్లయ్య గారి ఇల్లు.

వ.నెం.7, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00833263/1031710, **ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ ఓబులేసుగల్లా విజయరాజు, తండ్రి: రాజశేఖర్, సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/71, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162 & శ్రీమతి ఓబులేసుగల్లా లక్ష్మీదేవి, భర్త: రాజశేఖర్, సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/71, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ బొమ్మగల్ల వెంకటరమణ, తండ్రి: చంద్రాయుడు, డి.నెం.14/80, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,21,065/- (ఒక లక్ష ఇరవైఒక్క వెయ్యి అరవైఐదు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**02-01-2025, **స్థిరాస్తి వివరములు:** సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/71, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162 లోని 83 చ॥అడుగుల విస్తీర్ణములోని ఆస్థికి హద్దులు: ఉత్తరం: పి. జయమ్మ గారి ఇల్లు, దక్షిణం: రాస్తా, తూర్పు: రోడ్డు, పడమర: ఎ. బాలసుబ్బయ్య గారి ఇల్లు.

వ.నెం.8, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00828504/1026280, **ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ కొండూరు హరికృష్ణ, తండ్రి: ఓబయ్య, సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/39, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162 & శ్రీమతి కొండూరు సుభాషిణి, భర్త: హరికృష్ణ, సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/39, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ బండిశిల హుస్సేన్, తండ్రి: దస్తగిరి, డి.నెం.13/209, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,10,840/- (ఒక లక్ష పదివేల ఎనిమిదివందల నలభై రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:** 02-01-2025, **స్థిరాస్తి వివరములు:** సర్వే నెం.753/2, సమీప డి.నెం.14/39, అరుంధతి నగర్, చెన్నూరు, కడప, ఎ.పి-516162 లోని 65 చ॥అడుగుల విస్తీర్ణములోని ఆస్థికి హద్దులు: ఉత్తరం: రాస్తా, దక్షిణం: రాస్తా, తూర్పు: పి. ప్రసాద్ గారి ఇల్లు, పడమర: శ్రీను గారి ఇల్లు.

స్థలం: కడప
తేది: 31-12-2024

సం/- అధీకృత అధికారి
M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్